మంత్రిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మంత్రులకు ఎమ్మెల్యే స్వాగతం

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 25) : ఉమ్మరి మహబూబ్‌నగర్ జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గం ఉద్దండాపూర్ రిజర్వాయర్ పనుల పురోగతిని పరిశీలించిన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలికారు.

జానంపేట వేంకటేశ్వర స్వామి దేవాలయం అద్భుతం

సినీ సంగీత దర్శకుడు ఆర్‌పిపట్నాయక్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 25) : ఇది ఎంతో అద్భుతమైన దేవాలయం. స్థల పురాణం ఎంతో గొప్పగా ఉంది. ఆలయ పరిసరాలను వైభవోపేతంగా తీర్చిదిద్దారు అంటూ ప్రముఖ టాలీవుడ్ సినీ సంగీత దర్శకుడు పట్నాయక్ అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని జానంపేట శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఆర్.పి.పట్నాయక్, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ స్రవంతి భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. భక్తులు సాయీశ్వర్ రెడ్డి, భూపాల్ పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న సినీ దర్శకుడు పట్నాయక్

ఫైర్ ఇంజన్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్

ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొంటాం : ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త) : ప్రకృతి విపత్తులతో పాటు అకస్మాత్తుగా జరిగే అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అన్ని వనరులను ప్రభుత్వం సమకూర్చుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో దాదాపు కోటి రూపాయలు నిధులతో నూతన అగ్నిమాపక ఇంజన్ వాహనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం అధికారి జగన్ ఆధ్వర్యంలో వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఫైర్ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... అగ్నిమాపక కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా నూతన భవనాన్ని ఇక్కడ నిర్మించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నేతలు బాబర్‌ఖాన్, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, ముబారక్, అందేమోహన్, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

ఉపాధ్యాయులున్నా.. విద్యార్థులులేరు.., విద్యార్థులున్నా.. ఉపాధ్యాయులు కరువు

విద్యాభివృద్ధిలో ఆసక్తికనబరచని టీచర్లు.., బడిబాటలో ఉపాధ్యాయులు విఫలం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు సంవత్సరాలుగా విద్యా శాఖలో నిలిచి పోయిన ఉపాధ్యాయుల బదిలీలు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది మాసాలకే రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ బదిలీలను చేపట్టి రెండు మాసాలు పూర్తవుతుంది. గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయ బదిలీలు నిలిచిపోయిన విషయం అందరికి తెలిసినప్పటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖలో సమూల మార్పులు తేవడానికి శ్రీకారం చుట్టింది. అయినప్పటికి రంగారెడ్డి జిల్లాలో మాత్రం విద్యార్థుల సంఖ్యకనుగుణంగా కొన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడం, మరి కొన్ని ప్రభుత్వ పాఠశాలలో పది మంది, ఇరవై మంది ఉన్న విద్యార్థులకు నలుగురు, ఐదు మంది ఉపాధ్యాయులను నియమించడం శోచనీయంగా మారింది. అనేక ప్రభుత్వ పాఠశాలలోని ఒక్కొక్క పాఠశాలలో పదిమంది, 19మంది, మరో పాఠశాలలో ఆరుమంది చొప్పున విద్యార్థులుండ డం చూస్తుంటే విడ్డూరంగా ఉంది. కొన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కంటే ఉపాధ్యాయులే అధికంగా ఉండడం ఆశ్చర్యంగా ఉంది. రాష్ట్ర రాజధానికి శివారు మండలాలైన మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్, మంచాల్, ఫరూఖ్‌నగర్, కేశంపేట్, చౌదరిగూడ మండలాల్లోని పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకంటే ఉపాధ్యాయులే అధికంగా ఉండడం పట్ల స్థానిక ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులు, మేధావులు,పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక మహేశ్వరం మండలం మానిక్యమ్మ గూడ ప్రాథమికోన్నత పాఠశాలలో మొత్తం ఆరు మంది విద్యార్థులకు ఐదు మంది ఉపాధ్యాయులుండడం గమనార్హం. ఇదే మండలంలోని దుబ్బచర్ల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో 18 మంది విద్యార్థులకు ఐదుమంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారంటే జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయులున్నప్పటికి విద్యార్థులు లేకపోవడం, రాకపోవడానికి ప్రధాన కారణం ప్రైవేటు పాఠశాలతో పాటు అక్కడ పనిచేస్తున్న, మండల అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయలోపమే అన్న విమర్శలు గుప్పుమంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు లేకపోయినప్పటికి ఉపాధ్యాయులు విధులకు రావడం.. పోవడం తప్ప విద్యాభివృద్ధిపట్ల పెద్దగా ఆసక్తి కనపర్చడం లేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడంలో విద్యా సంవత్సరం ఆరంభంలో ముందు జాగ్రత్తగా ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా పనిచేస్తూ గ్రామాల్లోని ఆయా ప్రజాప్రతినిధులను కలవడం, ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న కలవడం వారికి సూచనలు, సలహాలు ఇవ్వకపోవడం ప్రధాన కారణమని విమర్శలు వెలువెత్తుతున్నాయి. బడిబాట నిర్వహించడంలో ఉపాధ్యాయులు ఘోరంగా వైఫల్యం చెందారనే విమర్శలు వస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఎంఈవోలు ఇంచార్జిలు, పర్యవేక్షణ లేకపోవడం, జిల్లా అధికారులు కూడా తనిఖీలు, పర్యవేక్షణ చేయకపోవడం వల్ల ఈ దుస్తుతి నెలకొందని ప్రచారం కొనసాగుతుంది. రాష్ట్ర రాజధాని శివారు మండలాలు రాజేంద్రనగర్, శంషాబాద్, శేరిలింగంపల్లి, మొయినాబాద్, సరూర్‌నగర్, బాలాపూర్, అమన్‌గల్, హయత్‌నగర్, షాద్‌నగర్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యాబివృద్ధి కుంటుపడుతుంది. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలలను తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులు

పరిసరాల పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి : ఎమ్మెల్యే

శంషాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త : స్వచ్ఛతాహిసేవ 2024లో భాగంగా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామపంచాయతీలోని అమ్మపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిని తమ పరిసరాలను గ్రామాన్ని దేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిచే ప్రతిజ్ఞ చేయించారు.లీ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జెడ్పిటిసి నీరటి తని రాజు ముదిరాజ్ జిల్లా పరిషత్ సీఈవో ప్రాజెక్టు డైరెక్టర్ ఎంపిడివో మున్ని మండల నాయకులు కుడిగంటి చంద్రారెడ్డి నీరటి రాజు ముదిరాజ్ అమ్మపల్లి ఆలయ ఈఓ రామశర్మ అమ్మపల్లి ఆలయ పౌండర్ చైర్మన్ వినోద్‌కుమార్ రావు నర్కుడ మాజీ సర్పంచ్ సునిగంటి సిద్దులు అమ్మపల్లి ఆలయ డైరెక్టర్లు చందనవెల్లి శ్రీనివాస్ నీరటి కృష్ణ ముదిరాజ్ గుండాల విశ్వనాథం గ్రామపంచాయతీ మాజీ సభ్యులు పర్వతం వెంకటయ్య టి కుమార్‌గౌడ్ రక్షిత్ గౌడ్ సాయినాథ్ పర్వతం బలవంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్దెమర్రి మల్లన్న దేవాలయం భూమి కబ్జాకు యత్నం

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు,యాదవసంఘం నాయకులు

శామీర్‌పేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ఉద్దెమర్రిలోని శ్రీమల్లిఖార్జునస్వామి దేవాలయ భూమిని కొందరు వ్యక్తులు కబ్జాలు చేయటానికి యత్నిస్తున్నారని ఈ భూమిని కాపాడాలంటూ మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డిని ఉద్దెమర్రి గ్రామస్తులు కలిసి ఫిర్యాదు చేశారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామస్తులు,యాదవసంఘం వారు కలిసి మండల తహసీల్దార్‌ను కలిసి దేవాలయ భూమిని కాపాడాలని వినతిపత్రం అందజేశారు. ఉద్దెమర్రిలోని శ్రీమల్లిఖార్జునస్వామి దేవాలయం సర్వేనెంబరు 271లో 2ఎకరాల భూమి ఉందని, దేవస్థానంకు చెందినదని, ఇతరులు కొందరు కబ్జా చేయటానికి కుట్రలు పన్నుతున్నారని తహసీల్దార్‌ను వారు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ భూమి దేవాలయంకు ఉండేలా తగు చర్యలు వారు కోరారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో ఉద్దెమర్రి గ్రామస్తులు,యాదవసంఘం సభ్యులు సంగం రాములు, వి.బాలయ్య. వి.మల్లేశ్, వి.ఎల్లయ్య, ఎం.శ్రీశైలం, మరి కొందరు యాదవ సంఘం సభ్యులు,స్థానికులు ఉండి పాల్గొన్నారు. పరిశీలించి విచారించి తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపినట్లు సంఘం సభ్యులు పేర్కొన్నారు.

చిరుధాన్యాల పంటలు పండించేందుకు

రైతులు ముందుకు రావాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

దోమ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త రైతులందరు చిరుధాన్యాలు పండించేటకు ముందుకు రావాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం దోమ మండల పరిధిలోని దోర్నాల్‌పల్లి, బాస్పల్లి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలవల్ల శరీరానికి కావలిన పోషకవిలువలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.అందుకు వాణిజ్య పంటలు తగ్గించి చిరుదాన్యాలు అయిన జొన్న, సజ్జ, రాగి, ఉలవ పంటలు పండించుటకు రైతులు ఆసక్తి చూపాలని తెలిపారు.రైతులకు కావలసిన సహకారం అందిస్తామని, ఆలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని తెలిపారు.దోర్నాల్‌పల్లి గ్రామములో వాసన్ స్వచ్ఛంద సంస్థ రైతుల ద్వారా చిరుదాన్యాల పంటలను సాగుచయించడముతో పండించిన చిరుదాన్యాలను పరిశీలించారు.రైతులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించి పంటసాగుచేయించిన సంస్థ ప్రతినిదులను అబినందించారు. గ్రామములో చిరుదాన్యాలు సాగుచేస్తున్న రైతులతో ముచ్చటించారు.గ్రామములో అందరు చిరుదాన్యాలు పండించుటకు ముందుకు రావాలని జిల్లాలోనే దోర్నాల్‌పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామములోని పాఠశాల ఆవరణ తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటి పాఠశాల ఆవరణలో మెక్కలు నాటారు. అనంతరం మండల పరిదిలోని బాస్పల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామములోని పాఠశాలను సందర్శించి పాఠశాల తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలో ఆవరణలో చెట్ల పెంపకం మరింత పెంచాలని ఉపాధ్యాయులకు సూచించి పాఠశాల ఆవరణలో మెక్కలనునాటారు. ఈ కార్యక్రమములో తహసిల్‌దార్ పురుషోత్తం,యంపిడివో మహేశ్‌బాబు,మండల ఇంచార్జి విద్యాధికారి వెంకట్, మాజీసర్పంచులు దోరాంనల్‌పల్లి యాదయ్యసాగర్, బాస్పల్లి అనంతయ్య, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్‌రావు, వాసన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,రైతులు అధికారులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి,పాల్గొన్న జిల్లా అధికారులు

పోస్టర్ ఆవిష్కరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణను మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి పలువురు జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అక్టోబరు 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంను పురస్కరించుకుని వారోత్సవాలను పురస్కరించుకుని వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ నెల 25నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలను జిల్లాలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వారోత్సవాల ప్రారంబోత్సవాల కార్యక్రమంలో పలువురు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్స్‌చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు. దీనిలో ఆయనతో పాటు డిఇఓ, డిఎంఅండ్‌హెచ్‌ఓ, డిఆర్‌డిఓ, డిసిఎస్‌ఓ, సిడిపిఓలు, జిల్లా వయోవృద్ధుల కమిటీ ప్రసిడెంట్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, కమిటీ సభ్యులు, పలువురు వయోవృ ద్ధులు, జిల్లాలోని ఓల్డ్ ఏజ్ హోమ్స్ నిర్వాహకులు పలువురు పాల్గొన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల కార్యక్రమాన్ని కృష్ణారెడ్డి వివరించారు. ఈ నెల 26న వృద్ధాశ్రమాలలో వయోవృద్ధుల క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాలు, 27న వాకతాన్ ర్యాలీ, 28న తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం 2007, ఆరోగ్య సంరక్షణపై అవగాహన, 29న పంచాయతీ సెక్రటరీలకు తల్లిదండ్రుల పోషణ,సంరక్షణ చట్టం 2007పై అవగాహన,ఎల్డర్ లైన్ టోల్‌ఫ్రీనెంబరు 14567పై అవగాహన సదస్సులు, 30న అంగన్‌వాడి కేంద్రాల్లో, పాఠశాలల్లో గ్రాండ్స్ పేరెంట్స్‌డే నిర్వాహణ, అక్టోబరు 1న జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమం నిర్వాహణ, ముగింపు కార్యక్రమం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న జిల్లా కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : పర్యావరణాన్ని పరిరక్షించుకో వడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి కోదడ రామచంద్ర స్వామి దేవాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత సేవా హీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతిరోజు ప్రతి ఇంటి నుంచి అరకిలో చెత్తను సేకరించడం జరుగుతుందని, సేకరించిన చెత్త నుండి తడిపొడి చెత్తను వేరుచేసి రీ సైకిలింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటి పరిసరాలను, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని వివరించారు. స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ తిలకించి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో కృష్ణారెడ్డి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మత్స్యకారులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: మత్స్యకారుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసికెళ్ళి పరిష్కారించడానికి కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దీమావ్యక్తం చేశారు. మత్స్యసంఘాల ఆధ్వర్యంలో చెరువులను, కుంటలను కాలుష్యం, కబ్జాల నుంచి కాపాడాలని మత్స్యవృత్తి రక్షణ, ఉపాధి జీవితభద్రత కల్పించాలంటూ గోరెంకల నర్సింహ్మా అధ్యక్షతన మత్స్యకారుల రాష్ట్ర సదస్సును బుదవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సదస్సుకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడి, సాయికుమార్‌తో పాటు టిజిఎంఎస్‌సిసిఎల్ రాష్ట్ర చైర్మన్ బోర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ముందుగా భారీ ర్యాలీ నిర్వహించి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మత్స్యకార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ..5500 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4.90లక్షల మంది మత్స్యకారులు సభ్యులుగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల రాయాల్టర్లు చెరువులను, కుంటలను కబ్జాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాను ఏర్పాటు చేసి చెరువులను కుంటలను కబ్జాలనుంచి కాపాడాలని అదేవిదంగా 50ఏండ్లు నిండిన మత్స్యకారులకు పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటి ఛైర్‌పర్సెన్ కప్పరి స్రవంతి, వైస్ ఛైర్మన్ బర్ల మంగజగదీశ్వర్, మత్స్యకార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు లెల్లెల బాలకృష్ణ, కోప్పు పద్మ, జిల్లా అధ్యక్షులు చెనముని శంకర్, సిద్ధేశ్వర్ తదితరులున్నారు.

రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించిన ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు,పాల్గొన్న వ్యవసాయ అధికారులు

సేంద్రీయ ఎరువుల తయారీపై శిక్షణ

శామీర్‌పేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త జగ్గంగూడ గ్రామ రైతుల వ్యవసాయ క్షేత్రంలో భూసార పరీక్షల నిర్వాహణపై, సేంద్రీయ ఎరువుల తయారీపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు నిర్వహించారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలోని రైతుల పొలాల వద్ద భూసారపరీక్షలు, సేంద్రీయ ఎరువుల తయారుపై ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఉచితంగ భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాలను ఇక్రిశాట్ వారు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ పుష్పజిత్ చౌదరి, డాక్టర్ లావణ్య, డాక్టర్ చేతన్ నింజే, డాక్టర్ లక్ష్మణరెడ్డి, ఎఒ రమేశ్, ఎఇఒ రవి, రైతులు బాల్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులపై చైర్మన్ ఆగ్రహం

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 25) : స్వచ్ఛత హి సేవా కార్యక్రమం షాద్‌నగర్ మున్సిపాలిటీ కమిషనర్ – చైర్మన్ మధ్య వాగ్వివాదానికి దారి తీసింది. షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్ స్థానిక కమిషనర్ వెంకన్న, మేనేజర్ చారి తదితరులపై ఆగ్రహం ప్రదర్శించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జరిగిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే ఎమ్మెల్యే శంకర్ తదితర నాయకులు సిబ్బంది కార్యక్రమానికి హాజరై కళాశాలలో స్వచ్ఛత సేవలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమం ముగించుకొని ఎమ్మెల్యే శంకర్ వెళ్లిపోగానే మున్సిపల్ చైర్మన్ నరేందర్ కార్యక్రమాని ఆలస్యంగా హాజరయ్యారు. దీంతో మున్సిపల్ కమిషనర్ వెంకన్నను చైర్మన్ నరేందర్ ఎందుకిలా చేశారు అంటూ నిలదీశారు.

ఎమ్మెల్యే ముందు బద్నాం చేయాలనుకుంటున్నారా..?

మున్సిపల్ కమిషనర్ వెంకన్నను చైర్మన్ కె.నరేందర్ రోడ్డుపైనే అందరు చూస్తుండగానే నిలదీశారు.. మీ ఇష్టం వచ్చినట్లు కార్యక్రమం నిర్వహించుకుంటే ఎలా..? ఎమ్మెల్యే వచ్చే విషయం నాకు ఎందుకు చెప్పలేదని నిలదీశారు. నాకు కూడా ఆయన ఎమ్మెల్యేనే మీరు మా మధ్య తగువు పెట్టి బద్నాం చేయాలని చూస్తున్నారా..? అని చైర్మన్ నరేందర్ కమిషనర్‌పై ఆగ్రహం ప్రదర్శించారు. దీంతో కమిషనర్ వెంకన్న స్పందిస్తూ అన్ని విషయాలు నేను చెప్పలేను కదా మున్సిపల్ మేనేజర్‌కు చెప్పాను, ఆయన చెబుతానని చెప్పారు అని కమిషనర్ తెలుపగా చైర్మన్ నరేందర్ ఆగ్రహంతో చిటికెలు వేస్తూ మేనేజర్ అంటూ కేకలు వేశారు. తమాషాలు చేస్తున్నావా అంటూ అసహనం వ్యక్తం చేశారు. మీరు ఇలా చేయడం పద్ధతి కాదంటూ అధికారులపై గురం అయ్యారు. దీంతో మున్సిపల్ కమిషనర్ వెంకన్న స్పందిస్తూ ఏదైనా విషయం ఉంటే రివ్యూ చేసుకుందా ఇలా రోడ్డుపై తిట్టుకుంటే ఎలా అని అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము విధి నిర్వహణలో ఎన్నో పనులు కష్టపడి చేస్తున్నామని ఇలా నిరుత్సాహపరిస్తే ఎలా అని కమిషనర్ ముసరులాడారు. చైర్మన్ నరేందర్‌తో పాటు మహిళా కౌన్సిలర్ చెట్ల పావని నర్సింలు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు జూపల్లి శంకర్ కూడా మున్సిపల్ కమిషనర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న చైర్మన్ నరేందర్

రచ్చ రచ్చ..

స్వచ్ఛతహి సేవా కార్యక్రమం అనంతరం రచ్చరంబోలా జరిగింది. మున్సిపల్ కమిషనర్ వెంకన్న, చైర్మన్ నరేందర్ మధ్య నడిరోడ్డుపై బహిరంగంగా జరిగిన వాగ్వాదాన్ని కాంగ్రెస్, టీఆర్ఎస్ శ్రేణులతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు అందరు వేడుక చూశారు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్ల మధ్య ఏం జరిగిందో తెలియదు గానీ ఒక్కసారిగా కమిషనర్ తీరుపై ఆగ్రహం ప్రస్పుటమైంది. ఇటీవల ప్రతిపక్ష పార్టీకి చెందిన స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్. నటరాజన్ సైతం కమిషనర్ తీరుపై ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ సైతం గడబిడ చేయడంతో అసలు ఏం జరుగుతుందని అందరూ గుసగుసలాడారు.

డ్రిప్‌పైప్‌తో యువకుడిని కాపాడిన స్థానికులు

కోట్‌పల్లి,సెప్టెంబరు 25,ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల కేంద్రంలో గత మూడు రోజుల ఏడతేరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం నాడు ఉదయం నుంచి వర్షం కురుస్తుండటంతో వాగులు వంకలు పొంగి పోర్లుతున్నాయి. సాయంత్రం వర్షం కొద్దిగా తగ్గుముక పడటంతో కోట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన బోండల శివసింగ్ తండ్రి బువన్‌సింగ్ అనే యువకుడు బహి ర్భుమికి వేళ్ళి తిరిగి వస్తుండగా ఒక్కసారి వాగు ఉధృతంగా కావడంతో చేసిది ఏమి లేక ఒక చెట్టుకు వేళ్ళాడు తుండటంతో స్థానికులు గమానించి వెంటనే డ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

రైతన్నలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు25, ప్రభాతవార్త: రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుదవారం మండల పరిధిలోని కప్పపహాడ్ గ్రామంలోని తిరుపతి రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. నీటి వసతులు ఉన్న వ్యవసాయ పొలాల్లో రైతులు ఆయిల్ ఫామ్ సాగుచేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చని దీనికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అయిల్ ఫామ్ తోటలకు చిడ పీడలు సోకే ఆస్కారం తక్కువగా ఉంటుందని సాగు చేయాలనుకుంటున్న రైతులకు ప్రభుత్వం 90శాతం మొక్కలకు రాయితీ ఇస్తుందని అదేవిదంగా డ్రిప్‌కు పెట్టుకుంటే బిసిలకు 90శాతం, ఎస్సీలకు వంద శాతం రాయితీ ఇస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్ని ఒక్కొటిగా నెరవేరుస్తుందని ఇందులో భాగంగానే రైతులకు రూ.31వేల కోట్లుతో రూ.రెండు లక్షల రుణమాఫి చేసిందన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింగ్‌రావు మాట్లాడుతూ..జిల్లాలో మూడువేల ఎకరాలు అయిల్ ఫామ్ సాగు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అయిల్ ఫామ్ సాగు మంచి లాభదాయకమని రైతులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఏడిఏ సుజాత, ఉద్యానశాఖ అధికారిణి నవీన, ఏఈఓ శ్రావణ్, మాజి జెడ్పిటిసి మహిపాల్, ఉప్పరిగూడ సహకార సవఘం చైర్మన్ పాండురంగారెడ్డి, నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు, ఈసి శేఖర్ గౌడ్, రైతులు తదితరులున్నారు.

పేదప్రజలకు ప్రభుత్వం సరైన న్యాయం చేయాలి

బిజెవైఎం జిల్లా కార్యదర్శి మైలారం విజయ్ కుమార్

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం పెద్దచెరువును హైడ్రా అధికరారులు పర్యటించడంలో పేదప్రజలు భయాందోళన చెందుతున్నారని వారికి ప్రభుత్వం సరైన న్యాయం చేశాకే చర్యలు తీసుకోవాలని బిజెవైఎం జిల్లా కార్యదర్శి మైలారం విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం పెద్దచెరువు ప్రధాన కాల్వలు రాచకాల్వ,పులెందరి వాగు, పెద్దవాగులను రియాల్టర్లు గత కొన్నెండ్లుగా కబ్జా చేస్తున్నటికి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఇప్పుడు హైడ్రా పేదప్రజలు కట్టుకున్న ఇండ్లపై డేగకన్నువేసి భయాందోళనకు గురిచేయడం సరైయిందికాదన్నారు. ముందుగా హైడ్రా ఇబ్రహీంపట్నం పెద్దచెరువు ప్రధాన కాల్వలు రాచకాల్వ,పులెందరి వాగు, పెద్దవాగులను కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కారు పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడిన బడాబాబులను వదిలేసి.. కాయాకష్టం చేసుకునే పేదల ఇండ్లను కూట్చడం సరైన పద్దతి కాదన్నారు.పేద ప్రజల ఇండ్లను కూల్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇండ్లు కట్టించి సరైన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఘనంగా దీన్‌దయాల్ జయంతి వేడుకలు

పండిత్ దీన్ దయాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబరు 25, (ప్రభాతవార్త) : ఏకాత్మతా మానవతా వాదాన్ని ప్రభోదిస్తూ విదేశి విధానాలపై మన దేశం ఆధారపడకుండా స్వదేశీయ భావనలతో స్వాలంబన దిశగా సాగడమే నిజమైన అభివృద్ధి అని చాటి చెప్పిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ నేతలు దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు అందెబాబయ్య, భూపాల్‌చారి, ప్యాట ఆశోక్, మల్చరం మురళీ, మఠం ఋషికేష్, చెట్ల వెంకటేష్, లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

జాతీయ వాదం కోసం బీజేపీలో చేరండి

బీజేపీ రాష్ట్రష కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి

బీజేపీ సభ్యత్వాలు స్వీకరిస్తున్న బీజేపీ నేతలు

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబరు 25, (ప్రభాతవార్త) : దేశం కోసం హిందూ ధర్మం పనిచేసే పార్టీ బీజేపీ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధర్‌రెడ్డి అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా సొంత పోలింగ్ బూత్ 238లో నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి స్వయంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ పార్టీ సభ్యత్వం దేశ వ్యాప్తంగా చాలా ఉత్సహంగా కొనసాగుతుందని, దేశంలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి సభ్యత్వ నమోదును ఏచస్తూ పోలింగ్ బూత్ అధ్యక్షులు నుంచి జాతీయ అధ్యక్షుని వరకు క్రమం తప్పకుండా ప్రజా స్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించుకునే పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రతి నాయకుడు తమ పోలింగ్ బూత్‌లో 100 సభ్యత్వాన్ని సభ్యులని చేర్పించాలని లక్ష్యంగా దేశ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. అందులో భాగంగానే 238వ పోలింగ్ బూత్ ఆధ్వర్యంలో 100 సభ్యత్వాలు పూర్తి చేశామన్నారు. నరేంద్ర మోడీ పాలన సుపరిపాలన అని, దేశం కీర్తి ప్రతిష్టాలను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు అందెబాబయ్య, భూపాలచారి, ప్యాట ఆశోక్, చెట్ల వెంకటేష్, మల్చం మురళీ, లక్ష్మీకాంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింహ్మ, నక్కల మల్లేష్, గట్టోజు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశుతోష్ ఉత్పల్ యొక్క ప్రభావవంతమైన ప్రయాణం

భవిష్యత్‌కు రూపకర్తలు ఇంజనీర్లు. వాస్తవికతతో ఆలోచనలను అనుసంధానించే సాంకేతిక వంతెనలను నిర్మిస్తారు. అమెజాన్ వద్ద వేలాది మంది ఇంజనీర్లు సంక్లిష్టతకు స్పష్టత తీసుకురావడానికి పని చేస్తారు. కొన్ని సంక్లిష్ట మైన వ్యాపార సవాళ్లను పరిష్కరించడానికి స్మార్ట్ మార్గాప్రదర్శిస్తారు.

రాయిలాపూర్ గ్రామంలో వరిపంటను పరిశీలిస్తున్న ఏఓ అర్చన తదితరులు

వరిపంటకు రోగాలు వచ్చిన వెంటనే మందులు వాడాలి

మేడ్చల్ మండల వ్యవసాయాధికారి అర్చన

మేడ్చల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ః వరి పంటకు రోగాలు వచ్చిన వెంటనే అందుకు తగిన మందును పిచికారి చేసి పంటను కాపాడుకోవాలని మేడ్చల్ మండల వ్యవసాయాధికారి అర్చన అన్నారు. మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్, శ్రీరంగవరం గ్రామంలోని వరి పంట పొలాలను ఏఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానా కాలం వరిపంటకు ఈ సమయంలో రోగాలు వస్తున్నాయని, రైతులు తమ పంటలో ఎలాంటి రోగం వచ్చినట్లు అనిపించిన వెంటనే అధికారుల సూచన మేరకు మందులు వాడాలని సూచించారు. వరి పొలంలో కాండం కుళ్ళు తెగులు కనిపిస్తే హెక్సాకొనజోల్ 2 మిల్లీ లీటర్లు, లేదా ప్రాపికొనజోల్ 1 మిల్లీ లీటర్, మెడ విరుపు తెగులుకు కానుగామైసిన్ 2.5 మిల్లీ లీటర్ మందును లీటరు నీటికి కలిపి పంటకు పిచికారి చేయాలని తెలిపారు. అగ్గి తెగులుకు ట్రైసైక్లోజోల్‌తో పాటు పికాక్సీస్ట్రోబిన్ 400 మిల్లీ లీటరును ఎకరానికి పిచికారి చేయాలని, అదే విదంగా కాటుక తెగులుకు ప్రాపికొనజోల్ 1 మిల్లీ లీటర్, లేదా కార్బండాజిమ్ 50 % డబ్ల్యుపి 1 గ్రామ్‌ను వెన్నులు పైకి వచ్చు దిశలో ఒకసారి, వారం రోజుల తర్వాత రెండవసారి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుమతి, తేజస్విని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరియర్ గైడెన్స్ విభాగం ఆధ్వర్యంలో మహిళలకు ఈ నెల 28న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక బుదవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఉంటుందని మహిళా సాధికారత అభివృద్ధి పథకం క్రింద పది, ఇంటర్, డిగ్రీ పాసైన మహిళలందరు ఈ ఉద్యోగా మేళాకు హాజరుకావచ్చుచొ తెలిపారు. అన్ని అర్హత పత్రాలతో పాటు, ఆధార్ కార్డు, రెండు పాస్‌ఫోటో సైజ్ ఫోటోలు తమ వెంట తీసుకరావాలని తెలిపారు. ఎంపికైన వారు రంగారెడ్డి కొంగరరలాన్‌లోని ఓ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపనీలో ఉద్యోగం చేయుటకు అవకాశం లభిస్తుందని నిరుద్యోగ మహిళలందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

కల్తీ వ్యాపారం చేస్తున్న ముఠాగుట్టురట్టు

938 కిలోల కుళ్లిన అల్లం వెల్లుల్లి పేస్టు
200వందల కిలోల కుళ్లిపోయిన ఎల్లిపాయలు పట్టివేత : ఎస్సై అన్వేష్‌రెడ్డి

కుల్కచర్ల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: కల్తీ ఆహారపదార్థాలు వస్తువులు అమ్మితే క్రిమినల్ చర్యలు తప్పవని ఎస్ఐ అన్వేష్‌రెడ్డి హెచ్చరించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో నకిలీ అల్లం పేస్టు అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్క్ఫోర్స్ పరిగి పోలీస్ అధికారులు కర్ణ సాగర్‌రెడ్డి డిఎస్‌పి కరుణాసాగర్‌రెడ్డి ఎస్సీ కే నారాయణరెడ్డి ఆదేశాలమేరకు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో చౌడపూర్ మండల కేంద్రంలోని శశిధర్ కిరాణా దుకాణంలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ అమ్ముతున్నారని తెలుసుకుని తనిఖీలు నిర్వహించగా నకిలీ కల్తీ అల్లం వెల్లుల్లి డబ్బాలు లభించాయి. షాపు యజమానిని విచారించగా అవి మహబూబ్‌నగర్‌లోని బాలకృష్ణ వెంకటేశ్వర్లు ద్వారా కొనుగోలు చేయడం జరి గిందని తెలిపారు. పోలీసులు వారిని చేరుకుని విచారించగా కీసర మండలంలోని దామోదర్‌రెడ్డి దగ్గర తీసుకున్నామని తెలిపారు. పోలీసులు కీసర చేరుకుని కల్తీ అల్లం వెల్లుల్లిపేస్ట్ తయారు చేస్తున్న ముకుంద జింజర్ అండ్ గార్లిక్ పేస్ట్ ఇండస్ట్రీపైన దాడులు నిర్వహించగా 200 కిలోల కుళ్లిపోయిన నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారికి ఉపయోగించే సిట్రిక్ యాసిడ్ ఎసిటిక్ మరియు టెస్టింగ్ కార్టులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వివిధ కేసులను కుల్కచర్ల పోలీస్‌స్టేషన్‌లో నమోదుచేసి నిందితుడు శశిధర్ బాలకృష్ణ వెంకటేశ్వర్లు దామోదర్‌రెడ్డిలను రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ఫోర్స్ పోలీసులు కుల్కచర్ల పోలీసులను జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అభినందించారు.

అయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

కేశంపేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫారం ప్లాంటేషన్ కార్యక్రమం నిర్దావెల్లి గ్రామంలో బుధవారం రైతుల పొలంలో నిర్వహించడం జరిగిందని ఎంపిడివో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్ మండల పరిషత్ అభివృది ్ధఅధికారి రవిచంద్ర కుమార్‌రెడ్డి మండల ఉద్యానవన అధికారి బిందు మరియు మండల పంచాయతీ అధికారి మరియు స్పెషల్ ఆఫీసర్ గ్రామపంచాయతీ కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ బుధవారం షాద్‌నగర్ యోజకవర్గంలో 300 ఎకరాలలో ఆయిల్‌ప్లాంటేషన్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేసుకోవడానికి ముందుకు వచ్చే రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్స్ కళాశాల 40 మంది ఎస్ఎస్‌వివాలంటీర్లు గ్రామ కారోబార్ రవి గ్రామ పారిశుధ్య కార్మికులు ప్రజలు పాల్గొనడం జరిగిందని ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి తెలిపారు.

నారాయనఖేడ్‌లో రాములు వర్ధంతి

నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: పట్టణంలోని నెహ్రూ నగర్ కాలనీలో బుధవారం నిర్వహించిన ఇమ్మడి రాములు 10వ వర్ధంతి సభలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ పాల్గొని రాములుకు నివాళులు అర్పించారు. ఇమ్మడి రాములు కుటుం సభ్యులు ఇమ్మడి వెంకమ్మ, మాజీ వార్డు సభ్యులు ఇమ్మడి నర్సింలు, మున్సిపల్ కాంట్రాక్టర్ ఇమ్మడి మల్వేశంలకు మచ్చేందర్ సానుభూతి ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మారుతి, బాసిత్, సత్యపాల్‌రెడ్డి, రాథోడ్ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ప్రభాకర్, పండరి యాదవ్, గంగారం ముదిరాజ్, అమ్రేయ నాయక్, కిష్టారెడ్డి, విశ్వనాథ్, జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, పరశురాంరెడ్డి, పండరి ముదిరాజ్, జగతి రాజు షెల్గిరా తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 'స్వచ్ఛతాహీ సేవా'

వెల్దుర్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలు ఎలాంటి అంటువ్యాధులు, ఇతర సమస్యలు వచ్చినా వైద్యులను సంప్రదించాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం

వెల్దుర్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని కోమటిపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం అంగన్వాడీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లులకు పోషకాలతో కూడిన పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాళ్లు సావిత్రి, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే

అయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : అయిల్ ఫామ్ సాగు చేసి రైతులు అధిక లాభాలు పొందవచ్చునని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని శ్రీకృష్ణ దేవాలయం వద్ద తాళ్ల శ్రీనివాస్‌గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర ఉద్యానశాఖ (హార్టికల్చర్) ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. అనంతరం శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పంటసాగు యాజమాన్య పద్ధతులు, ఉపాధిహామీ పథకంలో పండ్ల తోటల పెంపకం రాయితీ వివరాల గురించి హార్టికల్చర్ అధికారులు,రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆయిల్ ఫామ్ పంట నూనెల పంట, మార్కెట్‌లో ఎప్పుడు డిమాండ్ ఉంటుందన్నారు. ఇతర పంటలతో పొలిస్తే వ్యవసాయ కూలీల అవసరం చాలా తక్కువగా ఉంటుందన్నారు.అయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులందరు మట్టి పరీక్షలు చేయించుకోవాలన్నారు. రైతులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, చేవెళ్ల స్వామి, వెంకట్‌రెడ్డి, కుమ్మరి చెన్నయ్య, జనార్దన్‌రెడ్డి, రాహుల్‌గుప్తా, రవీందర్‌నాయక్, గౌరీశ్వర్, రాఘవేందర్, ఏడీఏ సురేష్‌బాబు, ఎంపీడీవో ఆపర్ణ, రైతులు తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, శ్రీకరప్ప తదితరులు ఉన్నారు.

స్వచ్ఛతా హి సేవ యజ్ఞంలా కొనసాగాలి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కనీస ధర్మమని... ప్రజలు స్వచ్ఛందంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలబడాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ సహకారంతో జరుగుతున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు ఒక యజ్ఞంలా చేపట్టాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్థానిక మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత హీసేవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను విద్యార్థులతో కలిసి తొలగించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులు కూడా కళాశాలను స్వయంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించుకుని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు అన్నింటిని పరిశుద్ధంతో వాటిని శుభ్రపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చీమ వెంకన్న, ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు బాబర్‌ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, శ్రీకాంత్‌రెడ్డి, అందె మోహన్, బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మూసి ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించేందుకకు వివరాలు సేకరించాలి
మూసి పరివాహక ప్రాంతాల్లో నివసించే వారికి భరోసా కల్పించాలి
జిల్లా కలెక్టర్ కె. శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : మూసి ప్రక్షాళనకు చర్యలు చేపట్టినందున మూసి పరివాహక ప్రాంతంలోని అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించేందుకు వివరాలు సేకరించాలని మూసి పరివాహక ప్రాంతంతో నివసించే వారికి భరోసా కల్పించేందుకు అధికారులు వారికి నచ్చచెప్పాలని కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. బుధవారం రాజేంద్రనగర్ మండల రెవెన్యూ కార్యాలయంలో మూసి పరివాహక ప్రాంత అభివృద్ధి, అక్రమ నిర్మాణాల తొలగింపు పై జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రంగారెడ్డి జిలాల్లోని గండిపేట్, రాజేంద్రనగర్ మండలాల్లోని మూసి పరివాహక ప్రాంతాలలో 332 ఆక్రమ నిర్మాణాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. గండిపేట్ మండలంలో 32 నిర్మాణాలు రాజేంద్రనగర్ మండలంలో 300 మూసి నది పరివాహక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించామని మొత్తం 332 నిర్మాణాలను తొలంగించాల్సి ఉన్నాయని, వారికి మరొకచోట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. మొదటగా నాలుగు బృందాలను ఏర్పాటు చేసి, మూసి పరివాహక ప్రాంతంలో ఆక్రమ నిర్మాణాల్లో ఉంటున్న వారికి ఎప్పటికైనా ఈ ఆక్రమ నిర్మాణాలు ఉండవని వారికి శాశ్వత నిర్మాణాలు గల ఇళ్లు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వనున్నట్లు అధికారులు నచ్చచెప్పాలని సూచించారు. ఈ టీములలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, సర్వే డిపార్ట్‌మెంట్ ఇతర సిబ్బంది 8 నుండి 10 మంది టీములుగా వెళ్లి ఇంటి యజమానికి సంబంధించి ఆధార్ కార్డు, ఇంటికి సంబందించిన పేపర్లు, కరెంట్ బిల్స్, అనుమతులు తదితర డాటాను సేకరించాలని సూచించారు. ఇప్పుడు ఉంటున్న ఇళ్లు వరదల ముప్పు ఉంటుందని, ఎప్పటికైనా నివాసాలకు అనువుగా ఉండదని వారికి తెలియజేయాలని అన్నారు. వీరికి ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల డ్రాను వారి చేతనే తీయించడం జరుగుతుందని, ఖాళీ చేయించు సమయంలో రవాణా ఖర్చుకూడా ప్రభుత్వమే భరిస్తుందని విషయం వారికి తెలియజేయాలని వివరించారు. బృందాలు తమ పరిదిలో కేటాయించిన ఆక్రమణదారులను పిలిచి వారికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని నచ్చచెప్పాలని అన్నారు. మూసి పరివాహక ప్రాంతాల్లో నివాసాలు కమర్షియల్ ఆక్రమణలు ఏ మేరకు ఉన్నాయో వివరాలు సేకరించాలని అన్నారు. పోలీచ్ శాఖ నుండి సరైన సహకారం కల్పించాలని పోలీస్ వారికి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మూసి రివర్ డెవలప్‌మెంట్ అథారిటీ జాయింట్ ఎండి. గౌతమి. రాజేంద్రనగర్ ఆర్డీవో, డిసిపి శ్రీనివాస్, రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్, మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు డిప్యూటి కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ రవికుమార్, నార్సింగ్ మున్సిపల్ అధికారులు , రాజేంద్రనగర్ ఎమ్మార్వో రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబూషన్ కంపెనీ లిమిటెడ్ (టిజిఎస్ పిడిసిఎల్) ఎక్స్‌గ్రేషియా తరఫున 40 వేల రూపాయలను బుధవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందచేశారు. నియోజకవర్గంలోని వాంగ్దల్ తండాకు చెందిన ఆవవి నాయక్, పిర్లతండాకు చెందిన కర్ర హరిసింగ్, కిష్టపూర్ గ్రామానికి చెందిన మల్లొడ్డి నారాయణలకు ఎమ్మెల్యే చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో మండల నాయకులు తహేర్, పండరి రెడ్డి, రమేష్ చౌహాన్, జైపాల్, ప్రభాకర్‌రెడ్డి, తుకారాం, గుండుపాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, సచిన్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

కొల్చారం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: మండలానికి 76 కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు మంజూరైనట్లు తహశీల్దార్ మహమ్మద్ గాఫర్ మియా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం (నేడు) నర్సా పూర్ పట్టణంలోని సాయికృష్ణ గార్డెన్స్‌లో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున లబ్ధిదారులు నర్సాపూర్ పట్టణంలో నిర్వహించే కార్యక్రమానికి వచ్చి చెక్కులు తీసుకోవాలని తహశీల్దార్ గఫార్ మియా తెలిపారు.

విద్యార్థినులకు ఉచిత బస్‌పాస్‌ల అందజేత

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థినులకు ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. ఘట్‌కేసర్ మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్‌పాస్‌లకు సంబంధించి సర్వీస చార్జ్‌లను చెల్లించి బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ చేతుల మీదుగా బస్‌పాస్‌ను బాలికలకు అందించారు. విద్యార్థినుల బస్‌పాస్‌ల చార్జీలను దేవేందర్ భరించ

ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం

తలకొండపల్లి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త వర్షాకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాప్తిస్తున్నాయని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చెన్నరంలో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ విషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటీసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్లు అఖిల్, అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 171 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు భారీన పడిన వారికి మందులు అందజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్‌రెడ్డి రమేష్‌నాయక్ ఆనంద్ రాములు రాజు నాయక్ శంకర్‌నాయక్ బుచ్చిరెడ్డి చిన్న ఈదుపురెడ్డి చందు నాయక్ శ్రీశైలం మల్లేష్ నరేష్‌నాయక్ ఏం మల్లయ్య ఎన్ మల్లయ్య గ్రామ కార్యదర్శి రాజునాయక్ జి మహేష్ వై మల్లయ్య జి నరసింహ కృష్ణమ చారి సత్యనారి ఎస్‌కె అర్షత్ లింగారెడ్డి ఆశా వర్కర్లు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

అర్హులకు గ్యాస్ సిలిండ్ ప్రొసిడింగ్ పత్రాలు

గ్యాస్ సబ్సిడీ ప్రొసిడింగ్ పంపిణీ చేస్తున్న జంగా నర్సింలు

నందిగామ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా అర్హులైన లబ్దిదారులకు బుధవారం నందిగామ మండలం నర్సప్పగూడలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింలు గ్రామంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండ్ ప్రొసిడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ కావలి కృష్ణ ఆధ్వర్యంలో జరిగి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకిరామ్ మాజీ ఎంపిటిసి దేపల్లె కుమార్‌గౌడ్ మాజీ ఉపసర్పంచ్ రవీందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శేఖర్ మాజీ వార్డు మెంబర్ బాలరాజ్ శ్రీనివాస్ శ్రీశైలం లబ్దిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్ చొరవతో పెండింగ్‌లో ఉన్న రహదారికి మోక్షం

అద్దంలా నిర్మాణమైన సిమెంట్ రోడ్డు

నందిగామ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో ఎన్నో ఏళ్లు తర్వాత సిడితండా గ్రామ పంచాయతీలో ఉన్న హెచ్‌బిఎల్ పరిశ్రమ రాకపోకలకు మోక్షం లబించింది. గోతులమయమైన అస్తవ్యస్తమై వ్యవసాయ పంట పొలాల మధ్య ఉన్న రహదారిపై నుంచి శవయాత్రతో శ్మశాన వాటికకు వెళ్లాలన్న ప్రజలు కార్మికులు రైల్వే స్టేషన్‌కు అయ్యప్ప సాయిబాబా దేవాలయాలకు వెళ్లాలంటేనే ఇబ్బందిగా ఉండేది. వాహనాల రాకపోకలు సాగించాలన్న వెనకంజ వేసేవారు. ఇలాంటి రహదారిని బాగుచేసే దశంలో ఎంతో మంది రైతులను మాజీ ప్రజాప్రతినిధులను అధికారులను రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు పరిశ్రమల యజమానులకు ఎంతోమందికి ప్రయోజనం చేకూరింది.

వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారి

పత్తిపంటలను పరిశీలిస్తున్న ఏఈవో సంజీవ్‌రాథోడ్

ధారూర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త మండల పరిధిలోని మైలారం ముందలి తండాలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన పత్తి, వరి పంటలను వ్యవసాయ అధికారి సంజీవ్ రాథోడ్ బుధవారం పరిశీలించారు. తమను ఎలాగైన ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారిని రైతులు కోరారు. ఈ సందర్భంగా పంట నష్టం నివేదికలు ప్రభుత్వానికి అందజేసి నష్టపరిహారం అందేలా చూస్తామని వ్యవసాయ అధికారి సంజీవ్‌రాథోడ్ రైతులకు సూచించారు. ఆయనతోపాటు ఏఈవో శిరీష ఎస్టిసెల్ మండల అధ్యక్షుడు దేవేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

3వ మహాసభలను జయప్రదం చేయండి

ధారూర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త అక్టోబర్ 8,9న జరిగే సిపిఎం 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మున్నూరు సోమరం గ్రామంలో సిపిఎం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరతెలంగాణ రైతన్న పోరాట వారసులువుగా పోరాట వీరుల స్ఫూర్తితో గ్రామాలలో ఉన్న పేదల సమస్యలపై పోరాడడానికి సిద్ధం కావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలు పరిష్కరించాలని రైతు బీమా రైతు బంధులను ప్రభుత్వం అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మదలపల్లి సుదర్శన్ యాదయ్య జంగయ్య శ్రీనివాస్ నర్సింలు హనుమంతు శ్రీను శంకరయ్య రాజు పాల్గొన్నారు,

షోగన్ విజువల్ ఎఫెక్ట్స్ కోసం..

డిస్నీలో వస్తున్న షోగన్‌కు అత్యుత్తమ ప్రత్యేక విజువల్ ఎఫెక్స్ చేసినందుకు భారత్‌లోని హైదరాబాద్‌లో ఉన్న పిక్సెల్లాయిడ్ స్టూడియోస్ ఎమ్మీ అవార్డు గెలుచుకోవడంతో ఒక మైలురాయిని సాధించింది. ఈ షో కోసం 150 మందితో కూడిన బృందం 2,800 పైగా వీఎఫ్ఎక్స్ షాట్‌లను అవిశ్రాంతంగా పనిచేసింది.

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

- శాంతిభద్రతల విషయాన్ని రాజకీయం చేయొద్దు
-మాజీ ఎమ్మెల్యేపై విరుచుకుపడ్డ సుధాకర్‌రెడ్డి

వికారాబాద్,సెప్టెంబరు25, ప్రభాతవార్త: అసెంబ్లీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ పై అ ుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మర్పల్లి మండలంలో ఓ కేసు వ్యవహారంలో మర్పల్లి పోలీస్ స్టేషన్ వద్ద వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పోలీసుల తీరును తప్పు పట్టారు. అనంతరం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ విషయమై బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్పల్లి, వికారాబాద్ మండలాల కాంగ్రెస్ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, మర్పల్లి మండలంలోని పట్లూరు గ్రామ శివారులో ఒక అ ుమానస్పదంగా మృతి చెందిన వ్యక్తి శవం పోలీసులకు లభ్యమైందని, దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆ శవం రామయ్య అని గుర్తించారు. మృతుడు రామయ్యను చివరగా కార్లో ఎక్కించుకొని వెళ్లిన, మృతుడు దాయదులు ఇద్దరిని పోలీసులు విచారణ చేశారని తెలిపారు. ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులు రాజకీయ రంగు పులిమి కాంగ్రెస్ డౌన్... డౌన్, స్పీకర్ డౌన్ డౌన్ అనడం ఏమిటని సుధాకర్ రెడ్డి ప్రశ్నించారు. మర్డర్ కేసుకు స్పీకర్ కు ఏం సంబంధం ఉందని, స్పీకర్ ను కేసులోకి ఏ విధంగా లాగుతున్నారని అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ స్థానికంగా ఉన్న ఎస్సై పై డాగులు వేయడం మానుకోవాలని చెప్పారు. ఒకే సారి ఎమ్మెల్యే పదవి చేపట్టిన మెతుకు ఆనంద్‌కు 200 ఎకరాలు ఎలా వచ్చిందో నియోజకవర్గ ప్రజలకు తెలుపాలని పేర్కొన్నారు. ఆనంద్ కు రాజకీయ అనుభవం లేకనే పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజలు నమ్మకంతో ఓట్లు

విలేకర్ల సమావేశంలో మాటాడుతున్న సుధాకర్‌రెడ్డి

వేస్తే, గడ్డం ప్రసాద్‌కుమార్ స్పీకర్ అయ్యారని అన్నారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజక వర్గ అభివృద్ధి కోసం నిరంతరం ఆరాట పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ స్పీకర్ జోలికి వస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. పార్టీ మారిన ఎమ్మెల్యే పదవులను రద్దు చేయాలని అనడానికి మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ఎవరని, ఎప్పుడేం చేయాలో స్పీకర్, ముఖ్యమంత్రికి బాగా తెలుసని అన్నారు. మర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు రామేశ్వర్ మాట్లాడుతూ, అధికారంలో ఉన్నపుడు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ దళితులపై ఎన్నో కేసులు పెట్టి చిత్రహింసలు పెట్టారని గుర్తు చేశారు. మాజీ జడ్పీ చైర్మన్ సునీతారెడ్డిపై దాడి చేయించిన ఘనత మెతుకు ఆనంద్ కే దక్కుతుందని అన్నారు. గతంలో ఆనంద్ రియల్ ఎస్టేట్ చేసి అమాయకుల భూములు ఆక్రమించారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జె.రత్నారెడ్డి, కిషన్‌నాయక్, చందర్ నాయక్, దుద్యాల లక్ష్మణ్, జి.నర్సిములు, చిగుర్లపల్లి రమేశ్‌కుమార్, ముత్తహర్ షరీఫ్, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీసీహెచ్ఎస్ రాజు

ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

ఆమనగల్లు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్) రాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రి రికార్డులు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న సేవలపై ఆసుపత్రిఆరా తీశారు. సీజన్ వ్యాధుల నేపథ్యంలో ఆసుపత్రిలో నమోదైన విష జ్వరాల సంఖ్యను వైద్యులు పరీక్షిత్ నరేందర్, నాగరాజు, మహమూనలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉన్నందున చిన్న భవనంలో రోగులకు వైద్యసేవలు అందుతున్న నేపథ్యంలో ప్రజలు సహకరించి వైద్య సేవలను పొందాలని కోరారు. ఆసుపత్రిలో నమోదైన ఓపీ, ఐపీ, గర్భిణీ స్త్రీల సంబంధించిన రికార్డులు, కుక్క, పాము, కోతి కాట్లకు సంబంధించిన వ్యాక్సిన్ నిలువలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు సకాలంలో వైద్య సేవలందించాలని సూచించారు. ఆసుపత్రికి గైనకాలజిస్టును త్వరలోనే నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే నూతనంగా విధుల్లో చేరిన నర్సులకు పలు వైద్య సేవలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. అనంతరం 50పడకల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ తిరుపతిరెడ్డి, హెడ్‌నర్సు ఏసుమణి, నర్సింగ్ ఆఫీసర్స్ అలివేలు, జ్యోతి, సంపూర్ణ, దేవేందర్, మునీరా, ఇందిరా, వేణు, గోపాల్‌రెడ్డి, గుజ్జరి శ్రీను, సురేష్, పవన్, సలీమా, మంగ, శాంతి తదితరులు ఉన్నారు.

ఆమనగల్లు ఎంఈఓగా పాండు

ఆమనగల్లు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల విద్యాధికారిగా పగిడిపాల పాండును ప్రభుత్వం నూతనంగా నియమించింది. బుధవారం అధికారి పాండు ప్రస్తుత ఎంఈఓ సర్దార్‌నాయక్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సేవలందిస్తున్న పాండుకు ప్రభుత్వం ఆమనగల్లు ఎంఈఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన ఎంఈఓగా చార్జీ తీసుకున్నారు. ఎంఆర్‌సీ కార్యాలయ సిబ్బంది నూతన ఎంఈఓ పాండుకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈసందర్భంగా ఏంఈఓ పాండు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తానని, విద్యాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

యూటీఎఫ్ అధ్యక్షులు గౌరారం గోపాల్

ఎంఈఓకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్,సెప్టెంబరు 25,ప్రభాతవార్త ః ఉపాధ్యాయులు,పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలాంటూ నూతన మండల విద్యాధికారి నేనావత్ హరిలాల్‌కు యూటీఎఫ్ అధ్యక్షులు గౌరారం గోపాల్ వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రంను ఇవ్వడం జరిగిందని,పాఠశాలలకు మధ్యాహ్న భోజనం రైస్‌ను పాఠశాల పాయింట్‌కు అందించాలన్నారు.విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏక రూప రెండవ జత దుస్తులు నేటికి అందించలేదన్నారు.ఎచ్ఎం బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఎచ్ఎం అలవెన్స్ అందించి ప్రతి నెలలో ఎచ్ఎం సమావేశాన్ని నిర్వహించి సమస్యలను పరిష్కరించాల న్నారు.గత పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ప్రోస్టింగ్స్ ద్వార సంపాదిత సెలవులు మంజూరు చేయాలన్నారు.విద్యాసంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు అవుతున్న పాఠశాల,ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరం కాలేదన్నారు.సమస్యలను త్వరగా పరిష్కరం కోసం కృషిచేయాలని ఎంఈఓకు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కార్యదర్శి మల్లేష్,ప్రధానకార్యదర్శి నరేందర్‌గౌడ్, కార్యదర్శి అలీముద్దీన్,వెంకటయ్య,శి వరాజ్,రమేష్,ఆనంద్, ప్రశాంత్, శోభారాణి,స్రవంతి,వేణుగోపాల్,సోమ్లానాయక్,ఖలీల్,గౌస్ పాల్గొన్నారు.

ఎన్ఎన్ఆర్‌లో ఘనంగా ఫార్మసిస్ట్ దినోత్సవం

ఘట్‌కేసర్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: ఔషధరంగంలో ఫార్మా నిపుణుల కోసం పరిశ్రమల నిరీక్షణ ఉందని టోరెంట్ ఫార్మా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కృష్ణమూర్తి భవనాసి అన్నారు. చౌదరిగూడ సమీపంలోని న్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో బుధవారం జరిగిన ప్రపంచ ఫార్మసిస్ట్ డే సెలబ్రేషన్స్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్ఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్, భిఫార్మా విద్యార్థులందరూ ఫార్మా పరిశ్రమ యొక్క ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తమను తాము అప్‌గ్రేడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. భారతదేశం ప్రపంచంలోనే జెనెరిక్ మందుల యొక్క అతిపెద్ద ఉత్పత్తిదారు డిజిటల్ యుగంలో పోటీని ఎదుర్కొవడానికి సబ్జెక్ట్ నాలెడ్జ్, కమ్యూనికేషన్, సాఫ్ట్, డిజిటల్ మార్కెటింగ్ స్కిల్స్ యొక్క ప్రాధాన్యతను డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పవన్‌కుమార్ వివరించారు. కమ్యూనిటి ఫార్మసిస్ట్ అశ్వజిత్ అంటువ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎన్ఎన్ఆర్‌జి డైరక్టర్ డాక్టర్ సివి.క్రిష్ణారెడ్డి, ఫార్మసీ డీన్ కృష్ణమోహన్ చిన్నాల, టిపిఓ కె.శ్రీకాంత్, అధ్యాపకులు, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డిని శాలువా కప్పి అభినందనలు తెలిపిన మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు

కమిషనర్ వీరారెడ్డికి అభినందనలు

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డిని మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బుధవారం కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఇటీవల కొత్తగా నియమితులైన కమిషనర్ వీరారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంటు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు బద్రీహేమంత్, ఎస్సీ సెల్ మున్సిపల్ అధ్యక్షుడు ఏర్ర మాధవిరాజు, కాంగ్రెస్ నాయకులు సహదేవ్ గౌడ్, బి. వెంకట్ రెడ్డి, పి. ప్రభాకర్ గౌడ్, నరేశ్ గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వీలిన గ్రామాల అభివృద్ధికి కృషి : చైర్మన్

పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 25, ప్రభాత వార్త: ఇటీవల పోచారం మున్సిపల్‌లో కలిసిన విలీన గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్‌లో విలీనమైన చౌదరిగూడ, వెంకటాపూర్, కొర్రెముల గ్రామాల్లో చైర్మన్ కొండల్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో పర్యటించి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగితెలుసుకున్నారు. జోడిమెట్ల చౌరాస్తా సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య సిబ్బంది చురుగ్గ పనిచేయాలని, నిత్యం చెత్తను సేకరించి గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని కోరారు. ఆయా గ్రామాల్లోని చెత్త డంపింగ్ యార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ వీరారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత మున్సిపాల్టియే లక్ష్యంగా..

పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకం మనందరం నిషేధించాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాల్టిగా ఉండటానికి మార్పు అనేది మన నుండే ప్రారంభం కావాలని అన్నారు. ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా గాజు సీసాలు, స్టీలు, నారా, పేపర్‌తో తయారు చేసిన కవర్లను వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

నవాబుపేట,సెప్టెంబరు 25, ప్రభాతవార్త: పమాదవశాత్తు గుర్తుతెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిదిలోని మూబారక్‌పూర్‌లో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మాల దర్శన్ (30) గ్రామ సమీపాన ఉన్న రైలు పట్టాలు దాటుతుంగా గుర్తు తెలియని రైలు ఢీకొని ఈ ప్రమాదం జరిగిందని వారు తెలిపారు. ఈ ఘటనలో తీవ్ర గాయలకు గురైన దర్శన్ అక్కడికి అక్కడే తుదిశ్వాస విడిచినట్లు వారు చెప్పారు.ఆయనకు వివాహమైందని భార్య, పిల్లలు ఉన్నారని తెలిపారు. రైలు పట్టాలు గ్రామానికి శాపంగా మారాయని వారు వాపోయారు ఈలాంటి సంఘటనలుకోకొళ్ళలుగా చొటుచేసుకున్నాయని ప్రాణాలకు పూర్తిగా రక్షణలేకుండా పోయిందని అన్నారు. పట్టాలపై ఫుట్ బ్రీడ్జి నిర్మాణం చేయించాలని ఎన్ని వినతులు చేసిన ప్రయోజనం లేకుండా పొయిందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ మేరకు ఘటనకు సంబందించి పోలీసులకు కూడా సమాచారం అందించినట్లు చెప్పారు.

దుద్యాల్ మండల విద్యాధికారిగా విజయరామరావు

బొంరాస్‌పేట్/దుద్యాల్,సెప్టెంబర్25,ప్రభాతవార్త ః జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుద్యాల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న విజయరామరావును దుద్యాల్ మండల విద్యాధికారిగా ప్రభుత్వం నియామించడం జరిగిందని అందుకు శాలువ,పూలదండలతో అయనను సన్మానించడం జరిగిందని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్రనాయకులు రవీందర్‌గౌడ్ అన్నారు.దుద్యాల్ మండలం నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషిచేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్,ప్రధానకార్యదర్శి ఎండి షఫీ,ఉపాధ్యాయులు అభయకుమార్,యుకుందరెడ్డి, మల్లప్ప, సుధాకర్‌రావు, రాములు,శ్రీనివాస్,రవి,సాలిబాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రొసిడింగ్ కాఫీలను అందజేస్తున్న నాయకులు

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

పేదల సంక్షేమం కోసం ఆహర్నిశలు శ్రమిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

కొత్తూర్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం మహిళా సాధికారత అని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్, కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్ అన్నారు. బుధవారం కొత్తూర్ పాలక పరిధిలోని కుమ్మరిగూడ, అక్కిచేనిగూడలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షులు బండారి భరత్ ఆధ్వర్యంలో గ్యాస్ సబ్సిడీకి సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పాటుపడుతుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్నారన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుందన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, బి.రాజేష్‌గౌడ్, నరసింహగౌడ్, వెంకటేశ్, లక్ష్మయ్య, బస్వరాజ్, యాదయ్య, సురేష్, అజయ్‌గౌడ్, నాయకులు ఉన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి హయాంలో కొడంగల్ మరింత అభివృద్ధి

యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ ఎం కృష్ణరాజు

కొండగల్ రూరల్,సెప్టెంబరు 25, ప్రభాతవార్త : సిఎం రేవంత్‌రెడ్డి హయాంలో కొడంగల్ మరింత అభివృద్ధిలో ముందుంటుందని యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ ఎం కృష్ణరాజు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అర్హులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలను కృష్ణరాజు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం హయాంలో కొడంగల్ మరింత అభివృద్ధిలో ముందుంటుందని అన్నారు. మహిళలను మరింత అభివృద్ధిలో ముందుండే విధంగా చూస్తున్నారని ఆయన తెలిపారు. మహిళలను కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో భాగస్వామ్య చేయడం జరుగుతుందన్నారు. రానున్న ఐదేళ్లలో కొడంగల్ రూపురేకలు మారబోతున్నాయని అన్నారు. కొండగల్ గాంధీనగర్‌కు చెందిన వడ్ల బుజప్ప కుమార్తె మమత మరియు అబ్దుల్ ఫహీమ్ మృతి చెందారు. వారి అంత్యక్రియల నిమిత్తం కృష్ణంరాజు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పల వెంకటయ్య జునియర్ కృష్ణంరాజు రాములు రమేష్ భాస్కర్ మాజీ కౌన్సిలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి బాలబాలికలకు పౌష్టికాహారం అందించాలి

శంషాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త : అంగన్‌వాడి కేంద్రాల్లో ఉన్న చిన్నారి బాలబాలికలకు సరియైన సమయంలో పౌష్టికాహారాన్ని అందించాలని మహేశ్వరం సిడిపివో శాంతిశ్రీ సూచించారు. బుధవారం శంషాబాద్ మండలంలోని పాలమాకుల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్‌వాడీ విద్యార్థులకు పోషణ అభియాన్ పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. చిన్నారి బాలబాలికలకు ప్రభుత్వ అందిస్తున్న పోషక ఆహారాలను సరియైన సమయంలో సమపాళ్లలో

రైతుభరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి

బొంరాస్‌పేట్, సెప్టెంబర్25,ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం రైతులకు వెంటనే రైతుభరోసా నిధులను విడుదల చేయాలని బొంరాస్‌పేట్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యాక్షులు నేహ్రూనాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హమీలను వెంటనే అమలుచేయడం తోపాటు రైతులకు అందించాల్సిన రైతుభరోసా 7500 రూపాయలను వెంటనే అందించాలన్నారు.రైతులకు పంటసాగుకోసం పెట్టుబడులకు ఇబ్బందులులేకుండా ఉండేందుకు రైతుభరోసా ఉపయోగపడుతుందని వర్షకాలంకు సంబంధించి పంటకాలం ముగుస్తున్న ఇప్పటి వరకు నిధులను విడుదల చేయలేదన్నారు.అలాగే వరి ధాన్యంకు 5వందల రూపాయల బోనస్‌ను కూడా ఈ పంటకాలం నుండి అందించాలని అయన కోరారు.

వైద్య శిబిరం విజయవంతం

పూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధి లోని ఎన్కెపల్లి గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల అద్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచితవైద్య శిభిరానికి 350మంది రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు శిభిరం నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు రకాల రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచిత మందులను అందజేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి ఆయా పార్టీల నాయకులు,యువజన,మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ కోర్సులలో సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరణ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : ప్రభుత్వ,ప్రైవేటు ఐటిఐ కోర్సులలో ఐదో విడతలో మిగులు సీట్ల భర్తికి ప్రవేశం చేయడం జరు గుతుందని గవర్నమెంట్ ఐటిఐ వికారాబాద్ ప్రిన్సిపల్ నరేంద్రబాబు తెలియజేశారు.కొత్తగాదరఖాస్తు చేసుకోనుటకు ఈనెల 28 ఉదయం 11 గంటల వరకు చేసుకోగలరని (ఇదివరకు జరిగిన విడుదలలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదు)2.పదవ తరగతి,8వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈ అవకా శం కలదని అయితే కొన్ని కోర్సులకు మాత్రమే 8వ తరగతి ఉత్తరం అయిన విద్యార్థులు అర్హులని ఆ వివరాలన్ని వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలి యజేశారు. 1-08-2024 నాటికి 14 సంవత్సరాలు నిండిన విద్యార్థులు దరఖా స్తులకు అర్హులు అయితే అప్టె ఏ వయస్సు వారైనా దరఖాస్తులకు అర్హులే అన్ని తెలిపారు. అన్ని వర్జినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాన్నారు. ఖాళీగా ఉన్న సీట్లకు అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు ఈనెల 28న ఉదయం 11 గంటల వరకు ప్రతిరోజు ఐటిఐని సంప్రదించగలరని మధ్యా హ్నం నిర్ధిష్టమైన వారికి కౌన్సిలింగ్ చేయబడును అన్ని ఒరిజిన ల్ సర్టిఫికెట్లతో హాజరు కాఎలని తెలిపారు.6.పై పద్ధతిన ప్రతిరోజు ఈనెల 28వరకు జరుగును 7.మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. ఇతర వివరాల కోసం 9177472488, 8555865421, 9177 954208ను సంప్రదిం చవలసిందిగా సూచించారు.

వరిపైరుకు కాండం తొలుచు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి: ఎవో బాసీత్

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని కాచవాని సింగారం, కొర్రెముల, ప్రతాప సింగారం తదితర గ్రామాల్లో బుధవారం వ్యవసాయ అధికారులు పర్యటించారు. ఆయా గ్రామాల్లో వరిపైరుకు సోకుతున్న కాండం తొలుచు పురుగు నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు వివరించారు. కాండం తొలుచు పురుగు నివారణకుగాను తక్షణమే రైతాంగం చర్యలు తీసుకో వాలని మండల వ్యవసాయ అధికారి బాసీత్ తెలిపారు. బ్యాక్టీరియా లీవ్ బ్లాట్‌తో పాటు కాండం తొలుచు పురుగును గుర్తించినట్లు తెలిపా రు. ఈ తెగులు నివారణకుగాను తొలి దశలో కాపర్ హైడ్రాక్సైడ్ 20 గ్రాములు, ప్లస్ స్టెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. పోటాష్ ఎరువును ఎకరానికి 15 నుండి 20 కిలోలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో బాసిత్, ఏఈవో జగదీశ్, మంజుల, రైతులు రాజిరెడ్డి, లింగం, శ్రవణ్, బాలరాజు, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డున పడి మున్సిపల్ పరువు తీయొద్దు

షాద్‌నగర్ పట్టణ 10వ వార్డు కౌన్సిలర్ శ్రావణి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 25) : ఏదైనా విషయం ఉంటే మున్సిపల్ కార్యాలయంలో కూర్చొని మాట్లాడుకోవాలి తప్ప పదిమందిలో మున్సిపాలిటీకి చెందిన ప్రభుత్వ సిబ్బంది పరువు పోయే విధంగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ వ్యవహరించడం సరికాదని షాద్ నగర్ పట్టణ 10వ వార్డు మహిళా కౌన్సిలర్ శ్రావణి హితవు పలికారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే షెడ్యూల్ వ్యవహారంలో అధికారులు మున్సిపల్ చైర్మన్ నరేందర్‌కు సరైన సమాచారం ఇవ్వలేదని స్థానిక మున్సిపల్ కమిషనర్‌ను, మున్సిపల్ సిబ్బంది జగదీశ్వర చారీ విషయంలో ఆగ్ర హంగా మందలించిన తీరు బాగోలేదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో సోషల్ మీడియాలో వచ్చిన కొన్ని వీడియోలు చూస్తే బాధాకరమని శ్రావణి పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ కార్యాలయానికి వెళ్లాక కమిషనర్, సిబ్బంది పట్ల తగిన విధంగా చర్యలు తీసుకోవడం లేదా ఇంకేదైనా మందలించడం చేస్తే బాగుండేదని, రోడ్డునపడి మున్సిపాలిటీ శాఖ పరువు తీయడం ఎంతవరకు సమంజసమని ఆమె పేర్కొన్నారు. తమాషాలు చేస్తున్నారా అంటూ కొన్న అభ్యంతరకర వ్యాఖ్యలు మున్సి పల్‌లో పనిచేస్తున్న వికలాంగుడైన సిబ్బంది పట్ల ఇలా మాట్లాడడం తగదని ఆమె అన్నారు. వికలాంగుడైన మున్సిపల్ సిబ్బంది చారి పట్ల దురుసుగా మాట్లాడడం, బూతులు తిట్టడం చైర్మన్ నరేందర్‌కు తగదని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అధికారులు చేస్తున్న అభివృద్ధి పనులలో ప్రోత్సాహం కల్పించే విధంగా పాలకమండలి ఉండాలని పేర్కొన్నారు. సిబ్బంది అధికారులు ఏదైనా తప్పు చేస్తే చైర్మన్ హోదాలో ఏ రకంగా చర్యలు తీసుకోవాలో దానికి అనుగుణంగా ఉండాలని ఇలా రోడ్లపై పడి బూతులు తిట్టుకుంటే మున్సిపాలిటీ పరువు పోదా అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చైర్మన్, కమిషనర్ వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం..అవార్డులు అందజేత

ఘట్‌కేసర్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్ఓఈ డీన్ వి.విజయకుమార్, సీఎస్ఈ డీన్ ప్రొఫెసర్ జి.విష్ణుమూర్తి, ఫార్మసీ డీన్ వసుధభక్షి, ఏయూ ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త సి.మల్లేశలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్కిట్, డాన్స్, కా వ్యవస్‌లో ఎన్ఎస్ఎస్‌పై అవగాహన కల్పించడం వంటి అనేక సందేశం వహించే కార్యకలాపాలతో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మధ్యాహ్నం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఏయూ వైఎస్‌చాన్సలర్ డాక్టర్ అర్చనమంత్రి ముఖ్యఅతిథిగా హాజరుకాగా గౌరవ అతిథిగా అడి మ్రషన్స్ డైరక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రావు, సాంస్కృతిక అతిథిగా గాయకుడు, రచయిత రాజశేఖర్‌పర్వా, ఒకప్పటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో వీసీ అర్చన ప్రసంగించి యూనివర్సిటీ స్థాయి పురస్కారాలను విడుదల చేసి విజేతలకు అవార్డును అందజేశారు.

చికిత్స పొందుతూ అటోడ్రైవర్ మృతి

హత్నూర, సెప్టెంబరు 25,ప్రభాతవార్త: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడని హత్నూర ఎస్ఐ సుభాష్ తెలిపారు. హత్నూర మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పటేల్ విఠల్‌గౌడ్ ఈనెల 17న ఆటో నడు పుతూ, దౌల్తాబాద్ నుండి మల్కాపూర్‌కు వస్తుండగా, వెనక వస్తున్న ఆర్టీసి బస్సు డ్రైవర్‌తో సైడ్ ఇచ్చే విషయంలో గొడవ జరిగిందని ఎస్ఐ తెలిపారు. బస్సుడ్రైవర్ 100నెంబర్‌కు కాల్‌చేయగా పోలీసు సిబ్బంది ఇద్దరు డ్రైవర్లను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించగా, ఆర్టీసి డ్రైవర్, పటేల్ విఠల్‌గౌడ్‌పై ఫిర్యాదు చేయడానికి సిద్దమవుతుండగా, తనపై పోలీసు కేసు నమోదు అవుతుందనే ఆందోళనతో డీజిల్ పోసుకొని నిప్పు అంటించుకోగా, పోలీసులు మంటలను ఆర్పి, చికిత్స నిమిత్తం నర్సాపూర్ అసుపత్రికి తరలించారని ఎస్.ఐ.సుభాష్ తెలిపారు. మెరుగైన చికిత్స నిమిత్తం అదేరోజు కుటుంభీకులు గాంధీ ఆసు పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ పటేట్ విఠల్‌గౌడ్(29) బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడని ఎస్ఐ తెలిపారు.

అద్రాస్‌పల్లి గీతకార్మికులకు న్యాయం చేయాలి

రాష్ట్ర గీతపనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలుగౌడ్

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) సెప్టెంబరు 25, ప్రభాతవార్త

అద్రాస్‌పల్లి గీతకార్మికులకు న్యాయం చేయాలని, ప్రభుత్వ భూమిలో హరితహారం కింద తాటి, ఈత చెట్లను నాటటం జరిగిందని, వాటిని కాపాడుతున్నట్లు, కొందరు ప్రైవేట్ వ్యక్తులు వచ్చి ప్రభుత్వ భూమి కాదని ప్రైవేట్ భూమి అని గీతకార్మికులను బెదిరిస్తున్నట్లు ఆ ప్రభుత్వ భూమిని సర్వే చేయాలని తెలంగాణ రాష్ట్ర గీతపనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుదవారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలో కల్లు వృత్తిదారును (గీతకార్మికులకు) కొందరు ప్రైవేట్ వ్యక్తులు వచ్చి బెదిరింపులకు దిగుతున్నారని ఈ విషయంపై కీసర ఆర్టీఓ కార్యాలయంలో గీతకార్మికులకు న్యాయం చేయాలని వినతిపత్రంను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ అద్రాస్‌పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్లు 33, 173/1, 174గల వాటిలో సుమారు 47ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. దీనిలో కల్లుగీతకార్మికులు వృత్తిరీత్య జీవనోపాధి కోసం ప్రభుత్వ భూమిలో ఈత,తాటి చెట్లను హరితహరంలో నాటటం జరిగిందని, వాటిని కాపాడుతూ వస్తున్నామన్నారు. కొందరు ప్రైవేట్ వ్యక్తులు వచ్చి గీతకార్మికులను బెదిరిస్తూ ఈ భూమి ప్రైవేట్ భూమి అంటూ ఉన్నారని, దీనిలో ఉన్న 15తాటి చెట్లను వారు ధ్వంసం చేశారని అన్నారు. 2015సంవత్సరం నుంచి హరితహారం కార్యక్రమం కింద తాటి,ఈత మొక్కలను నాటటం జరిగిందని, బోరు వేసి మోటర్, డ్రిప్ ద్వారా వాటిని పెంచటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూమిలో హరితహారం కింద తాటి,ఈత చెట్లను నాటినట్లు ప్రభుత్వ జిఓ 560ప్రకారం కల్లుగీతకార్మికుల సంఘానికి 10ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని పలుసార్లు కోరటం జరుగుతూనే ఉందన్నారు. ఈ విషయంపై మూడుచింతలపల్లి మండల తహసీల్దార్‌కు, ఆర్డీఓకు, జిల్లా కలెక్టర్‌కు, ఎక్సైజ్ సూపరిండెంట్‌కు, ఎక్సైజ్ సిఐల దృష్టికి తీసుకవెళ్లటం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అద్రాస్‌పల్లిలోని ప్రభుత్వ భూమిని సర్వే చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మ, అద్రాస్‌పల్లి గ్రామ అధ్యక్షులు రంగ నాగేశ్‌గౌడ్, రంగ వీరేశ్‌గౌడ్, రంగ వెంకటేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్, గంగల వీరస్వామిగౌడ్, గంగల కృష్ణగౌడ్, గంగల రమేశ్‌గౌడ్, రంగ ఇస్తారిగౌడ్ పలువురు గీతకార్మికులు పాల్గొన్నారు.

మండల విద్యాధికారుల నియామకం

పరిగి సెప్టెంబరు25,ప్రభాతవార్త : పరిగి నియోజకవర్గంలోని మండలాల వారిగా మండల నోడల్ అధికారులను మండల విద్యాధికారులుగా,జిల్లా విద్యా శాఖ పదోన్నతి కల్పించింది.పరిగి మండల విద్యాధికారిగా ఎం.గోపాల్ (జిహెచ్ఎం నెం1 పరిగి),కుల్కచర్ల మండల విద్యాధికారిగా హబీబ్ అహ్మద్ (జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ కుల్కచర్ల),పూడూరు మండల విద్యాధికారిగా సాయిరెడ్డి(జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ పూడూరు),చౌడపూర్ మండల విద్యాధికారిగా రాంచందర్ (జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ మందిపాల్)దోమ మండల విద్యాధికారిగా వెంకట్(జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ బోంపల్లి)లను విద్యాశాఖ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.బుధవారం విద్యార్థులుగా వీరు బాధ్యతలు స్వీకరించారు.

నూతన విద్యాధికారికి సన్మానం

చౌడపూర్ సెప్టెంబరు 25,ప్రభాతవార్త : చౌడాపూర్ మండలానికి నూతనంగా నియమితులైన మండల విద్యాధికారి రాంచందర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు.విద్యాధికారిగా రామచందర్ మండలంలో విద్యాప్రమాణాలు పెంచేలా కృషి చేస్తారని పటిష్టమైన విద్యా బోధనను అమలు చేయాలని పలువురు కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కొత్త ఉమాపతి రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నరసింహ నాయక్,వెంకట్, యాదయ్య, వెంకటేష్,చిన్నయ్య,రమేష్,కృష్ణయ్య,మణికంఠ,నర్సింహా,శ్రీను,సాయిలు,గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలి

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబరు 25,(ప్రభాతవార్త): గ్రామాభివృద్ధిలో ప్రతతి ఒక్కరు పాలు పంచుకోవాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగ శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో పరిశుభ్రత పనులు చేపటారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలని ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం విధులు విన్వహించాలని ఆయన పెర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం ప్రతి ఒక్కరు పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టేంట్‌లు లక్ష్మారెడ్డి, దేవోజి, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబరు 25,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం అన్ని గ్రామాల పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలలో గల పారిశుధ్య కార్మికులు తప్పని సరిగా హాజరు కావాలని కోరారు. వైద్య శిభిరం ఉదయం 11గంటలకు ప్రారంబమవుతందని ఆయన పెర్కొన్నారు.

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

షాబాద్, సెప్టెంబరు 25, ప్రభవార్త : గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో హెతిబా అన్నారు. బుధవారం షాబాద్‌లోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోషకాహార వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా ఇద్దరికి సరిపడ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు, పాలతో పాటు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు రమాదేవి, సృజన, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతిని జయప్రదం చేయాలి

షాబాద్, సెప్టెంబర్ 25, ప్రభవార్త : తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని జయప్రదం చేయాలని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం చంద్రయ్య అన్నారు. బుధవారం షాబాద్‌లో ఆయన మాట్లాడుతూ... .తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని షాబాద్ మండల కేంద్రంలో ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నామని, కావున అందరు తప్పక హాజరై జయప్రదం చేయాలని కోరారు.

విద్యావాలంటీర్లకు వేతనాలు ఇచ్చిన రాజేష్‌పటేల్

కొందుర్గు, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త) : మండల కేంద్రంలోని బాలుర, బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ వేతనాలు అందజేశారు. బుధవారం నాడు ఆయన ఆ పాఠశాలకు వెళ్లి విద్యావాలంటీర్లు శిరీష, సోనిలకు 9 వేల చొప్పున వేతనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, రాధాకృష్ణ నాయకులు జగదీశ్వర్‌గౌడ్, గోపాల్, యాదగిరి, గణేష్, రాజుగౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులను అవమానపరుస్తూ దాడిచేసిన ఆర్టిసి డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలి : జంగయ్య

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: ఐకెపిలో ఉద్యోగం చేస్తున్న రవీందర్ (వికలాంగుడు)ని తన వికలత్వాన్ని చూపుతూ ఆవమానకరమైన దుర్భాషలతో దాడిచేసిన ఆర్టిసి డ్రైవర్ జంగయ్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య ఆర్టిసి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం ఆర్టిసి డిపో మేనేజర్ వెంకటనర్సప్పకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య మాట్లాడుతూ.. వికలాంగులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు.వికలాంగులపై అవమానపరుస్తూ దాడిచేయడం సరైయింది కాదని దీనిపై ఆర్టిసి యాజమాన్యం తక్షణమే స్పందించి దాడికి పాల్పడిన ఆర్టిసి ఉద్యోగిపై చర్యలు తీసుకొని తనను ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా ఆర్టిసి బస్సుల్లో వికలాంగులకు కేటాయించిన సీట్లల్లో వికలాంగులను మాత్రమే కూర్చునేల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు చిట్టి రాజు, జిల్లా అధికార ప్రతినిధి యాచారం జంగయ్య, నియోజకవర్గ ఇంచార్జి మద్దెల బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు గువ్వల యాదయ్య, ఆకుల సంజీవ, నాగరాజు తదితరులున్నారు.

రేపు తెలంగాణ ఉద్యమ కారులకు ఆత్మీయ సత్కారం

సైఫాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ కారులకు ఈ నెల 27న సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్‌లో ఆత్మీయ ఘన సత్కారం నిర్వ హిస్తున్నామని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం తెలిపింది. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం ఛైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ తదితరులు ఈ ఆత్మీయ సత్కారానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవి ష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథు లుగా టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టిజెఎస్ అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, చామల కిరణ్‌కు మార్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (నవీన్), విమలక్క, దిలీప్‌కుమార్, వెన్నల గద్దర్ తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర,సెప్టెంబరు25,ప్రభాతవార్తః స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపి నాయకులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.బుదవారం మున్సిపల్ పరిధిలోని అహ్మద్‌గూడ గ్రామంలో నరేంద్రమోడీ శక్తి కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.దేశంలో బిజేపిని అతి పెద్ద పార్టీగా చేయడమే సభ్యత్వ నమోదు ఉద్దేశ్యమన్నారు.దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చడంలో ప్రతి కార్యకర్త ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.దేశంలో సంసంకృతి సాంప్రదాయాలు కాపాడాలంటే అందరమూ బిజేపి వెంటనే ఉండాలని పిలుపుచ్చిరు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెవైఎం సెక్రటరీ విక్రమ్‌సింగ్,రాష్ట్ర మహిళా మోర్చ నాయకురాలు విజయలక్ష్మీ, నాయకులు గాలి సంపత్ యాదవ్,రవీందర్‌రెడ్డి, కిషన్‌సింగ్ సురేందర్‌రెడ్డి, సంధ్య సింగ్ లతబాయి,పవన్‌సింగ్, సాయికిరణ్,అప్పారావు, రఘునందన్‌సింగ్,హరినాథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట

వార్డులలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర,సెప్టెంబరు25,ప్రభాతవార్తః నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పెద్ద పీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.బుదవారం మున్సిపాలిటీ పరిధిలోని 6,7వ వార్డులోని మున్సిపల్ సాదారణ నిధులు 20 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో మున్సిపాలిటీని నంబర్‌వన్ స్థానంలో ఉంచుతానన్నారు.మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి పధంలో నడిపించడానికి కృషి చేస్తానని అన్నారు.కాలనీ ప్రజలకు మౌళిక సదుపా యాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కమీషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి,గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

తడి పొడి చెత్తను వేరుగా చేయాలి

కాలనీలలో వ్యర్థాలను తొలిగిస్తున్న ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

కీసర,సెప్టెంబరు25,ప్రభాతవార్తః తడి పొడి చెత్తను వేరుగా చేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.బుదవారం "స్వచ్ఛత హీ సేవ 2024"లో భాగంగా 1,2,3వ వార్డులలో గ్రామ,పట్టణ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,తడి పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించారు.అనంతరం పార్కు స్థలంలో పిచ్చి మొక్కలు,ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేశారు.నాసిన్ చెరువులో వినాయకుడి నిమజ్జనం వ్యర్థాలను తొలగించారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రోడ్డుపై ఉన్న చెత్త ప్రదేశాల్లో చెత్తను తొలగించి చెత్త వేయకూడదన్నారు. పరిసరాల పరిశుభ్రత,తడిచెత్త,పొడి చెత్తను వేరు చేసి విదానంపై ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ నాగమణి, కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవ యజ్ఞంలా కొనసాగాలి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

విద్యార్థులు, నేతలతో కలిసి పారిశుధ్య పనులు చేస్తున్న వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కనీస ధర్మమని... ప్రజలు స్వచ్ఛందంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలబడాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ సహకారంతో జరుగుతున్న స్వచ్ఛత హీ సేవ